
క్రిస్మస్ శోభ

● విద్యుత్ దీపాల వెలుగులో చర్చిలు ● నేటి ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు


చర్చిలోపల ఏసు క్రీస్తు జననం దృశ్యాలు





దుండిగల్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కొని నియోజకవర్గంలోని చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతలు గాంచిన దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిల్లా పూర్‌లోని పునీత ఇన్నాషివారి దేవాలయం చర్చి పేరొందింది. 50 సంవత్సరాల క్రితం గాగిల్లాపూర్ గ్రామంలో గుడిసెలు వేసుకుని అందులో ఏసుక్రీస్తు బొమ్మలను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా 1974లో చర్చి గాగిల్లా పూర్‌లో పునీత ఇన్నాషివారి చర్చిని నిర్మిం చారు. అప్పటి నుంచి చర్చిలో ప్రార్థనలు కొన సాగుతూ వస్తున్నాయి.

◆ ఈ చర్చికి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరగడంతో 2008 డిసెంబరు 3వ తేదీన మరో చర్చిని నిర్మించేందుకు పనులు మొదలు పెట్టారు. సుమారు 11 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో 110 ఫీట్ల ఎత్తుతో తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద చర్చిని నిర్మించారు. నాలుగు సంవత్సరాల పాటు నిర్మాణ పనులు కొనసాగిన ఈ చర్చిని 2014 మే 6వ తేదీన ప్రారంభించారు. దాతలు, గ్రామస్తులు అందించిన పూర్తి సహాయ సహ కారంతో చర్చి నిర్మాణ పనులను విజయవం తంగా పూర్తి చేశారు.

◆ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా 25వ తేదీన ఉదయం 7.30 గంటలకు దివ్య బలిపూజ సమర్పణ, సాయంత్రం ప్రదక్షిణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల ఆలా పణ తదితర కార్యక్రమాలు నిర్వహించను న్నారు. చర్చిలో ఏసు క్రీస్తు, మేరీమాత, బాల ఏసుల ప్రతిమలు చూపరులను ఎంత గానో ఆకర్షిస్తున్నాయి.

నేడు మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

కుత్బుల్లాపూర్: మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయం తిని సోమవారం గాజులరామారంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి నివాళు లర్పిస్తారని తెలిపారు. ఈ జయంతి వేడుకలకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని నిర్వాహ కులు కోరారు.

నేడు సామూహిక గణపతి హోమం

చింతల్: చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ శ్రీధర్మ శాస్త సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7గంటలకు శ్రీవీ రాంజనేయస్వామి ఆలయంలోని హరి హర క్షేత్రంలో సామూహిక గణపతి హోమం నిర్వహించనున్నారు. ఈ హోమంలో పాల్గొనదలిచే వారు ఫోన్ నం .90596 63440లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

నియామకం

రంగారెడ్డినగర్: టీయూడబ్ల్యూజే ఏ–143 అనుబంధ చిన్న పత్రికల సం ఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు


భగవద్గీత పఠనం చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: శివ శక్తి ధ్యాన యోగ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గీతా జయంతి వేడుకలు షాపూర్‌నగర్‌లోని పూర్ణిమ స్కూల్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై గీతా పఠనంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వక్తలు భగవద్గీత విశిష్టతను వివరించారు. శివశక్తి ధ్యాన యోగ సాధక బృందం నిర్వహించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. అనంతరం షాపూర్‌నగర్ వీధుల్లో రాధాకృష్ణులను పల్లకిలో ఊరేగించారు.

మహదేవపురం నూతన కమిటీ ఎన్నిక

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ మహ దేవపురం నూతన కమిటీ అధ్యక్షుడిగా కె.వెంక ట్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం మహదేవపురం లో జరిగిన బస్తీ సమావేశంలో నూతన కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదా రులుగా నాగేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఉపాధ్య క్షులుగా జగదీశ్వర్‌రెడ్డి, రంగారావు, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌బాబు, సంయుక్త కార్యద ర్శులుగా రాఘవేంద్రరెడ్డి,ప్రవీణ్‌కుమార్, కోశా ధికారిగా ప్రభాకర్‌రెడ్డి, మరో పదిహేను మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బస్తీ వాసులు, కార్యవర్గ సభ్యుల సహకారంతో మహదేవపురంలో మౌలిక సదుపాయాలను మెరుగ పరిచేందుకు కృషి చేస్తామన్నారు.

మాణిక్‌రావ్ ఠాక్రేను కలిసిన కాంగ్రెస్ నేతలు


మాణిక్‌రావ్ ఠాక్రేను కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుండిగల్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన మాణిక్ రావ్ ఠాక్రేను పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆయనను కలిసి సత్క రించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అంజ న్‌కుమార్ యాదవ్, మహేశ్‌కుమార్‌గౌడ్, టీపీ సీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, ప్రొటోకాల్ కమిటీ చైర్మన్ హర్కర వేణు గోపాల్‌లతో కలిశారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటిన నాటి నుంచి అగ్రనాయకులను అందరిని సమ న్వయ పరిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు మాణిక్‌రావ్ ఠాక్రే ఎంతో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ గోవా రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఆయనకు భూపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గ్యార్వీ ఉత్సవాలు

రంగారెడ్డినగర్: గ్యార్వీ ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లోని గౌస్–ఏ–పక్ దర్గాలో ఆదివారం గ్యార్వీ ఉత్సవాలు ఘనం గా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చాదర్ కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్యార్వీ ఉత్స వాల్లో హిందూ, ముస్లింలు కలిసికట్టుగా పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీఆర్ ఎస్ డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, నాయకులు ప్రభుదాస్, జమీల్, దశరథ్, మంజూర్ భాయ్, ఖదీర్, సమీర్, సిరాజ్, ఖయ్యుం, నారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

నిజాంపేట్: బాచుపల్లిలోని వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంతా క్లాజ్ వేషధారణలో ఆకట్టుకోగా స్కూల్ డైరె క్టర్ కొడాలి విజయరాణి ఆధ్వర్యంలో ఒక్కొ క్కరికి ప్రత్యేకంగా క్రిస్మస్ కానుకలను అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మ స్‌కు సంబంధించి రూపొందించిన క్రీస్తు జననం చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడు కల్లో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కుత్బుల్లాపూర్: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ టీఎస్ఆర్ గార్డెన్స్‌లో డ్రైనేజీ సమస్యపై ఆదివారం ఆయన స్థాని కంగా పర్యటించారు. డ్రైనేజీ సమస్య తీవ్రతను పరిశీలించిన భరతసింహారెడ్డి సం బంధిత అధికారులతో ఫోన్లలో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ప్రకాష్, సాయిలు, జైల్‌సింగ్, రాజేందర్‌రెడ్డి, మధుసూదన్, మధు తదితరులు ఉన్నారు.

న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

మేడ్చల్ డీసీపీ శబరీష్



కుత్బుల్లాపూర్: అనుమతి లేకుండా నూతన సం వత్సర వేడుకలు నిర్వ హిస్తే కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరి స్తామని మేడ్చల్ డీసీపీ శబరీష్ పేర్కొన్నారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి సూచన మేరకు ఇప్పటికే మార్గదర్శకాలు ఇచ్చామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించిన తర్వాత వారికి అను మతులు ఇస్తానమి ఆదివారం ఆయన ‘సాక్షి’తో తెలిపారు. వేడుకలు జరిగే ప్రాంతం లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

◆ మేడ్చల్ జోన్ పరిధిలోని ఏడు పోలీస్‌స్టే షన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తా మన్నారు. కేసులు నమోదు చేసి జైలుకు పం పుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే పేట్‌బషీ రాబాద్, శామీర్‌పేట్, అల్వాల్, జినోమ్ వ్యాలీ, మేడ్చల్, సూరారం, దుండిగల్ పోలీ స్‌స్టేషన్ల సీఐలు, డీఐలతో సమీక్ష నిర్వహించి పేట్‌బషీరాబాద్, మేడ్చల్ ఏసీపీలకు ఆదే శాలు జారీ చేశామన్నారు. ఎప్పటికప్పుడు వీరు పరిస్థితిని సమీక్షిస్తారని తెలిపారు. గొడవలు జరిగితే వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ రైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరి స్తామని హెచ్చరించారు.

ఇందిరమ్మకాలనీ ఫేజ్–2లో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పర్యటన


కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్–2లో నెల కొన్న సమస్యలపై ఆయన పర్యటించారు. స్థానికంగా సరైన రోడ్లు, డ్రైనేజీ లైన్‌లు లేకపో వడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ


అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ నీలారెడ్డి

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ 11వ డివి జన్ పరిధిలోని కేటీఆర్‌కాలనీలో ఆదివారం అయ్యప్పస్వామి మహా పడిపూజను భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానంద్, మేయర్ కొలన్ నీలారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పల భజనలు, కీర్తనలతో ఆ ప్రాంత మంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది.

‘సార్వత్రిక’ సన్నద్ధత షురూ

లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై యంత్రాంగం దృష్టి

● పోలింగ్ కేంద్రాల మార్పులుపై చర్యలు
● కుటుంబ సభ్యులందరూ ఒకే కేంద్రంలోనే ఓటు వేసేలా కసరత్తు



సాక్షి, మేడ్చల్ జిల్లా: సార్వత్రిక ఎన్నికల నిర్వ హణపై అధికార యంత్రాంగం దృష్టి సారిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశా లతో గ్రేటర్‌తో సహా శివారు మేడ్చల్–మ ల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులతో పాటు కీలకమైన అంశాలపై సంబంధిత అధి కార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది.

కుటుంబమంతా ఒకేచోట ఓటేసేలా..

ఒక కుటుంబంలో సాధారణంగా మూడునా లుగు ఓట్లు ఉంటాయి. ఉమ్మడి కుటుంబంలో ఈ సంఖ్య రెట్టింపు ఉండొచ్చు. అయితే అక్కడ క్కడా కొన్ని కుటుంబాల్లో ఒకరు ఓ పోలింగ్ కేంద్రంలో, వేరొకరు మరో పోలింగ్ కేంద్రంలో ఓటేసే పరిస్థితులు ఉంటున్నాయి. తద్వారా కొంతమంది ఓటేసేందుకు ఆసక్తి చూపించడం లేదని ఎన్నికల సంఘం గుర్తించింది. అందుకే ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తోంది. బీఎల్ ఏల సహకారం లేదా సాంకే తిక సాయంతో ఈ ప్రక్రియకు పూనుకోవచ్చు. శాసనసభ ఎన్నికలతో పోలి స్తే ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశముం ది. 2024 సంవత్సరానికి సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితా ఇప్పటికే విడుదలైంది. దీని ప్రకారం జనవరి 6 నాటికి పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. మార్పులుచే ర్పులు.. విచారణ అనంతరం తుది జాబి తాను ఫిబ్రవరి 8న విడుదల చేస్తారు. మార్చి రెండో వారం వరకు 18 ఏళ్లు నిం డిన వారికి ఓటేసే అవకాశం కల్పించే వీలు న్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించాకే..

ఇటీవల శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ ఆయా పోలింగ్ కేంద్రాలను మరోసారి పరిశీలించి నివేదిక అందించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ర్యాంపులు, విద్యుత్తు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి సక్ర మంగా ఉందో లేదో గమనించాలని సూచిం చింది. గ్రేటర్‌తోసహా శివారు జిల్లాలలో 29 శాసనసభ నియోజకవర్గాల్లో ఆయా ఎన్నికల నిర్వహణా ధికారులు, రెవెన్యూ అధికా రులు దీనిపై కసరత్తు మొదలుపెట్టారు. రెండు రోజుల్లో నివేదికను కలెక్టర్లకు అందించనున్నారు.

ప్రస్తుతమున్న పోలింగ్ కేంద్రాలు	
జిల్లా	పోలింగ్ కేంద్రాలు
హైదరాబాద్	3,986
రంగారెడ్డి	3,369
మేడ్చల్–మల్కాజిగిరి	2,397
మొత్తం	9,752

ఓటర్ల కూర్పుపై కసరత్తు

◆ ప్రస్తుతం పోలింగ్ కేంద్రాల వారీగా గరిష్ఠంగా 1500 వరకు ఓటర్లను చేర్చారు.

◆ మేడ్చల్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియో జకవర్గాల్లోని పలు పోలింగ్ కేంద్రాల్లో అత్యధికంగా 1490 మంది ఓటర్లున్నారు.అ త్యల్పంగా 345 మంది ఓటర్లున్న పోలింగ్ కేంద్రం ఉంది. ఇతర నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయి. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో చాలాచోట్ల ఓటర్ల సంఖ్య తక్కువగానే ఉం ది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఒక పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య గరిష్ఠంగా 1,500 ఉండేలా చూడాలని అధికారులు నిర్ణ యించారు. అదే సమయంలో ఓటర్లకు పోలింగ్ కేంద్రం ఎక్కువ దూరం ఉండొద్దని భావిస్తున్నారు. 1,500 మంది కంటే అధిక ఓటర్లుంటే ఆయాచోట్ల రెండు పోలింగ్ కేం ద్రాలను ఏర్పాటుచేసే అవకాశాలున్నాయి. ఇటీవల శాసనసభ ఎన్నికల సమయంలో ఏదేని పోలింగ్ కేంద్రంలో ఇబ్బందులు తలెత్తినట్లు గుర్తించినా, ఓటర్లకు దూరంగా ఉన్నట్లు ఫిర్యాదులు అందినా నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. మార్పులు చేర్పుల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల సం ఖ్య స్వల్పంగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

నిజాంపేట్: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. ఆదివారం బాచు పల్లిలో జరిగిన కార్యక్రమంలో సూరారం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన అమృత్, నారాయణ, శివ, శ్రీనివాస్ రాజు, రామకృష్ణ, కిరణ్, సాయిరామ్ కాంగ్రె స్‌లో చేరారు. పార్టీలో చేరగా వారికి హన్మంతరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల ప్రదానం

నిజాంపేట్: ప్రగతినగర్ సుందరయ్య భవనంలోని ప్రగతి టెక్ అకాడమీ ఆధ్వ ర్యంలో వెబ్ డిజైనింగ్, జావా, ట్యాలీ, కం ప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్, మల్టీ మీడియా, ఫొటోషాప్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు మల్లేష్, సుబ్బారావు మాట్లాడుతూ... ఉపాధి అవకాశాలు పెం పొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వ హిస్తున్నామని అన్నారు. దీనిని నిరుద్యో గులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరిలో మరో బ్యాచ్‌ను ప్రారంభి స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహీం, మురళీకృష్ణ, సుందరయ్య భవనం నిర్వహణ కమిటీ కన్వీనర్ చారి తదిత రులు పాల్గొన్నారు.